నితిలాంధ్ర

కథ: రాచకొండ విశ్వనాథశాస్త్రి

అనాభంగం

'గోపి' న్కూలు నుండి వస్తూనే చేతిలో వున్న ఆ పుస్తకాల సంచి ఒకమూలకు విసిరి 'అమ్మా - అమ్మా' అంటూ తల్లి దగ్గరకు సరుగెత్తాడు. అమ్మ రాధమ్మ వంటయింట్లో వుంది. దారిలో నాయనమ్మ ఎదురై "ఏమిటీ బాబూ ఆ హడావుడి. నాకు చెప్పకూడదా!" అంటూ గోపిని ఆపేందుకు ప్రయత్నించింది. కాని గోపి నాయనమ్మను తప్పించుకుని వంట ఇంట్లోకి జొరబడ్డాడు.

తాపిగా పీటమీదకూచుని కూరలు తరుగుతూన్న రాధమ్మ గోపి వంక ఆప్యాయంగా చూస్తూ, "ఫోరవాయి ఇంత పొద్దలాడే దయచేశారు? యీ రోజు. ఏమిటా విశేషం. ఏదో పుణ్యం పుచ్చినట్టుందే! అంటూ గోపి ముఖంలోకి చూచింది.

గోపికి ఇంకా పదేళ్ళయినా సరిగా నిండలేదు. వయస్సుకు మించిన పూజా-పోహులు, హైస్కూల్లో 8 వ ఫారం చదువుతున్నాడు. తల్లిదండ్రులకు ఒక్కగానూ ఒకబిడ్డ. తండ్రి రాజారావు బోర్డు స్కూలులో ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ సంపాదిస్తాడు.

అమ్మ రాధమ్మ గోపీంటే పంచ ప్రాణాలు కరులతుంది. నాయనమ్మ సీతమ్మా అంతే. కాని గోపికి మాత్రం నాయనమ్మ అంటే ఎంతో లోకువ.

ఇక రాజారావుకు ఏగోడవాలేదు ఏదో లొద్దిపాటి ఉద్యోగం చేస్తున్నా తండ్రి-తాతల కాలంనాటినుండి వున్న ఆ రెండెకరాల కొండ్ర తను అమ్మక తప్పిందికాదు. పూర్వులు ఆర్జించిన ఆ కాస్తకొండ్రను అమ్మడం అతనికి సుతరామూ యిష్టంలేదు. కాని యేంచేస్తాడు! ఆ నాడు తండ్రి కాలం చేస్తే చేతిలో దమ్మిడీ లేదు. దిన - వారాలకుగాను అప్పుచేసాడు. ఆ మరునటి సంవత్సరం వచ్చిన ఉప్పెన గాలికి కొంప కాస్తా కూలిపోతే ఇంటి కోసం మళ్ళీ అప్పుచేయక తప్పిందికాదు

కాని అది తీర్చేమార్గం! రాధమ్మ మెళ్లోవున్న ఆ చిన్నం - చితుక అమ్మేస్తానంది. ఆ మాత్రానికి బుణం చెల్లుబడి అవుతుందా! సీతమ్మనుపలహా అడిగేడు. ఆమె కళ్ళకళ్ళ పర్యంతమై "కాని కాల మొచ్చింది నీకుతోచిట్లు చెయ్యి" అని మాత్రం చెప్పగలిగిందా నాడు.

అల్లా చూస్తూనే నెలలు సంవత్సరాలు గడిచాయి. ఇకచేసేదేలేక ఆరింటికరాలు అప్పులవాడికి కట్టబెట్టి బుణవిముక్తి పొందానని పంతోషించాడు రాజారావు. కాని యిల్లు గడిచేమార్గం! ఆ జిల్లాబోర్డు యిచ్చే జీతపు రాళ్ళు నెలలు గడిచినా చేతికి అందవు.

నెలా ఆఖరు కాగానే ఆ నలభై రూపాయిలు తీసుకుపోయి ముచ్చటగా ఇల్లాలు చేతిలో పెట్టాలని తాపత్రయపడతాడు. పోని నెలఖరుకు కాక పోయినా రెండో నెలలోనైనా రాజారావు తన ముచ్చట తీర్చుకోగలిగాడా! అంటే, యేమో! సందేహమే

భార్యాకేమో యివ్వలేక పోతున్నాననే బాధ వృద్ధాప్యంలోవున్న తల్లిని సరిగా చూడలేక పోతున్నాననే విచారం, వున్న ఒకేఒక సంతానానికి మర్దు-మురికెం తీర్చలేకపోతున్నాననే తాపత్రయం పిత్రార్జితం కాస్తా పోయిందనే జిజ్ఞాస రాజారావును ఆరోజు కారోజు కుంగదీశాయి. నిండా నాలుగు సంవత్సరాలాయే లేదు కాని ఎంతో వయస్సు మళ్లినవాడిలా అగుపిస్తాడు.

అమ్మా! నీకు భలే మంచి మాట చెబుతానమ్మా! అన్నాడు గోపి విస్పారిన మెహంతో.

అమ్మ రాధమ్మ ఆనందంతో చేతులు రెండూ సుర్రుంగా తుడుచుకొని బిడ్డ దగ్గరకు తీసు కొని ఆప్యాయంగా చెక్కిళ్లు నిమురుతూ "యేదో చెప్పు చూదాం. ఆ భలే మంచి మాటలో ఎంత మంచిదో" అంటూ గుమ్మంలో కూలబడివున్న అత్తగారివైపు చూసింది.

సీతమ్మ ఏదో మాట్లాడదామనికి ప్రయత్నించింది కాని గోపి సీతమ్మను "యేయి నువ్వు వక్కడనుండి వెళ్లవే" అంటూ గదమాయించాడు.

రాధమ్మ గోపీని బుజ్జగించింది. "కాదు బాబూ పత్రికలలో ప్రకటించేవన్నీ పచ్చి మోసమైతే పత్రికల కోసం యింతమంది జనం యుగుళ్ళు పడిగాపులు పడివుంటారు? ఒకసారి మోసమని తెలుసుకుంటే రెండోసారి ఆ పత్రిక యెవరు ముట్టుకుంటారు. యేదైనా యథార్థమైతేనే పత్రికల్లో వేస్తారు" అంది.

గోపి వెంటనే అన్నాడు "నాయనమ్మా మనకు ఆ బంగారం పంపుతాడా? వాడు."

"ఎందుకు పంపడు పంపుతాడు. వాడు గనక బంగారం పంపితే మన మాట గెలుస్తుంది. లేకపోతే మీ అమ్మ మాటే నిజమవుతుంది."

అవును నాయనమ్మా మన మాటే గెలుస్తుంది అంటూ గోపీ లేచి సీతమ్మ మెడ వాటేసుకున్నాడు.

సీతమ్మ అప్యాయంగా గోపిని హృదయానికి హత్తుకుని ముద్దు పెట్టుకుంది.

"ఆ బంగారం ఏమి చేద్దాం నాయనమ్మా" అన్నాడు గోపి మళ్ళీ.

"సీతమ్మ చిరునవ్వు నవ్వి చెయ్యడానికేముంది? నాలుగేళ్ళుపోతే నీ పెళ్ళాం రాగానేవస్తుంది. దానికోసం దాచి అట్టి పెడదాం."

గోపి చికాకుతో లేచి నిలబడి "ఇదిగో అలాంటి మాటలన్నవంటే తంతాను" అన్నాడు, నాయనమ్మవంక కొరకొర చూస్తూ.

సీతమ్మ మళ్లీ తిరిగి ప్రశ్నించింది. "యేం చెల్లి చేసుకోవా?"

గోపికి ఎక్కడలేని కోపం వచ్చింది సీతమ్మ పిఱుమీద దభీలున గుద్దు వేసాడు.

సీతమ్మ మూలుగు తూలి "అయ్యో రాధమ్మతల్లీ! చస్తిగే" అనికేక పెట్టింది.

వంట ఇంట్లోనున్న రాధమ్మ బయటకు పరుగెత్తుకు వచ్చింది.

గోపి పలాయనం చిత్తగించాడు రాధమ్మ విస్తుపోయిచూస్తూ బాబు కొట్టాడా! అర్థమయ్యా! అంది.

"లేదు అల్లీ కొట్టలేదు. కొడతాడే మోనని భయపడి కేకపెట్టా" అంటే అంది చేతిలోవున్న విస్తరిలోంచ చూస్తూ సీతమ్మ.

కాని యదార్థం రాధమ్మ గ్రహించకపోలేదు. ఆమె తన అత్తగారి నుద్దేశించి "అత్తయ్యా గోపిని గట్టిగా మందలించాలి లేకపోతే వాడు మరీ అటకాయింగా తయారయ్యేట్టున్నాడు. అంది.

"వాడికేమి తెలుసునమ్మా పసికాయి. నాలుగేళ్ళు పోతేవాడికే వివరంవస్తుంది బాబు ఉరంజీసు కావాలిగా" అంది సీతమ్మ కోడలవైపు చూడకుండానే

ఇది ఈ సమాధానంతో రాధమ్మ సంతృప్తిపడలేదు. రాధమ్మలోకజ్ఞానం తెలిసినమనిషి వయస్సూ చిన్నవీనా ఇరుగు పొరుగువారికి యెన్నో చిక్కు సమస్యలపై సక్కని సలహా చిస్తూ వుంటుంది గాధమ్మ అంటే ఆ వాడి కతనికా ఎంతో అభిమానం.

అత్తగారివైపు చూస్తూ రాధమ్మ మళ్ళీ అన్నది "బాబును యిప్పటినుండి మనం కొంచెం అదుపుఆజ్ఞల్లో పెట్టాలి మంచి అలవాట్లు అలవడేట్టు చూడాలి వాడికి కోపం తెప్పించే మాటలు చెప్పడం మంచిది కాదు. మనం యిది గ్రహించకపోతే వాడు కొక్కిగా యిగా తయారవుతాడు. పరకిమాలిన వాడవుతాడు."

సీతమ్మ తల పైకెత్తి సూన్య దృక్కులతో కోడలి ముఖంలోకి చూచింది. రాధమ్మ ముఖంలో, ఆ చూపుల్లో అపూర్వమైన సానుభూతి అగుపిస్తోంది కాని కోడలికి యేమి సమాధానంచెప్పాలో ఆమెకు తోచిందికాదు ఎట్టకేలకు తన సహజధోరణిలో మౌనాన్ని ఆశ్రయించింది. "ఇదంతా నా నుంచేనా! ఏ బిడ్డ నాయాలంగా చెడిపోతున్నా డనేగా నీవ నేడి. నా కర్మం"అంటూ తల కొట్టుకొంది.

ఈ మాటలకు రాధమ్మ లోలోన ఎంతో బాధపడింది. కాని గంభీరంగా అరిగిపోయిన అన్నది. "అత్తయ్యా నేను చెప్పుతున్నది బాబుగురించి. మన మందరి బాధ్యతను గురించి. కాని మీరేదో అపార్థం చేసినట్టుగాని, చేస్తున్నట్టుగాని నేనేమీ మిమ్ములను అనలేదు. మీరు పడుతున్న ఈ తాపత్రయం అనవసరం. అందరభ్యర్థనా గా. అయినా వయస్సు పైబడ్డకొలదీ మీరూ పసిపిల్లలు కూడా యిక్కువవుతోంది" అంటూ రాధమ్మ లోపలికి పోయింది

♦ ♦ ♦

రోజులు గడిచాయి గోపి బంగీ కోసం పోస్టాఫీసును చుట్టూ తిరిగాడు. ఎన్నాళ్ళకు వచ్చింది కాదు. చివరకు యిదంతా మోసమే నని, పత్రికలలో పడేవన్నీ పచ్చి అబద్ధాలని అనుకో సాగాడు గోపి. అంతేకాదు. తోటి పిల్లలతో వాదించాడు కూడా.

కాని ఒకరోజు అకస్మాత్తుగా పోస్టుమాను గోపిని పిలచి "నీ పేర బంగీ వచ్చింది. తీసుకుంటారా?" అని అడిగాడు.

గోపి ఆతురతగా "ఇచ్చేయి" అని చెయ్యి చాపాడు.

పోస్టుమన్ చిరునవ్వు నవ్వి అన్నాడు "ఇదిగో అబ్బాయి! డబ్బు పట్టాలి డబ్బు. రు 5 4 0 కడతావా! పట్టాలేకపోతే బంగీ తీసుకో"

గోపి నిశ్చాంతపోయి. "అమ్మయ్యో రు 5-4-0 యే. కట్టినే పంపుతానని ప్రకటించాడుగా! యిప్పుడు డబ్బెం దుకు!" అన్నాడు పోస్టుమన్ వంక చూస్తూ.

"అదేమో నాకు తెలియదు డబ్బుంటే బంగీ తీసుకో. లేకపోతేపిప్పి పంపేస్తాం" అన్నాడు పోస్టుమన్.

మరి దానిలో బంగారం వుంటుందా!" అని అడిగాడు గోపి.

"యిస్సా! యీ చదువతా ఎందుకయ్యా! మీ పెద్దవాళ్ళ దగ్గర పోదాము." అన్నాడు పోస్టుమన్

పెద్దవాళ్ళ దగ్గరకు పోవడం గోపికి యిష్టంలేదు. ప్యాంటు జేబు తడిమాడు. ఆ నెలజీతం కట్టడానికి యిచ్చిన డబ్బు జేబులో వుంది. మారు మాటాడ కుండా. 5-4-0 యిచ్చి బంగీతీసుకున్నాడు. ఇక ఆ పూట క్లాసు కూడా ఎగ్గొట్టాడు.

రోజుకంటె ముందుగా ఇంటికి చేరి ఒంటరిగా గదిలోకూర్చి తలుపు బిగించాడు. ఎంతో కష్టంమీద బంగీ పూడదీసి చూచాడు. బంగారం మిల - మిల మెరిసింది. గోపి ఆనందంతో కేక పెట్టాడు.

సీతమ్మ వచ్చి తలుపు తట్టింది.

గోపి విజయగర్వంతో తలుపు తీసి యిదిగో బంగారం అంటూ నాయనమ్మకును చూపెట్టాడు.

సీతమ్మ మోము విప్పారింది. నిజంగా బంగారమే. తళ-తళ లాడుతూంది. అనుకొంది తనలో

గోపి తల్లిదగ్గరకు పరుగెత్తాడు సీతమ్మ ఆలోచనలో పడింది.

భర్త చనిపోయే ముందు ఆ చేతులున్నా మురుగులు పగిలిపోతే తీసి పెట్టెలో పెట్టింది. అప్పటినుండి బోసి చేతులతోనే వుంటోంది. ఇంటులో ఒక సవరను వాటిమీద వేయిస్తే అవి సరిఅవుతాయి అనుకుంది. "నా పూపిరికాస్తా పోతే వాడికే వుంటుందిగా"అనుకుంటూ ఒక నారి రెండు చేతులవంకా చూసుకుంది సీతమ్మ

గోపి బంగారంముక్కను అమ్మ రాధమ్మ చేతిలో పెట్టాడు. రాధమ్మ ఆ ముక్క అటూ యిటూ తిప్పిచూచి "బాబూ! ఇది పూర్తికానే వచ్చిందా" అని ప్రశ్నించింది.

గోపి తటపటాయించాడు యేదో మోసం జరిగిందని తల్లి చూపులుబట్టే గ్రహించాడు "రేపటి కట్టకుండా ఆ డబ్బుతో బంగీ తెచ్చానమ్మా" అని చెప్పి తల క్రిందికి వాల్చాడు.

రాధమ్మ నవ్వుతూ నుంటాయి. "ఏమ మ్మా అది బంగారం కాదా" అన్నాడు గోపి. గోపిప్రశ్నకు రాధమ్మ సమాధానం చెప్పకుండా ఆ అపురూప బంగారపు ముక్కను ఉప్పూరిల్లాలో ముంచి పైకి తీసింది.

అప్పటివరకు మిలమిల మెరుస్తున్న ఆ అమెరికా బంగారం మట్టి కడ్డలా నల్లబడింది

గోపి కళ్ళనుండి నీటిచుక్కలు రాలాయి.

సోవియట్ సాహిత్య చరిత్రలో హాస్యగర్భిత అధిక్షేపక కావ్యప్రాధాన్యత

విరాళు అడుగుతున్న ప్రశ్నయిది: "సోవియట్ సమాజంలో వర్గవ్యత్యాసాలు రూపుమాసి పోయాయి. అవి నిర్మూలింపబడి నప్పుడు, సారస్వతంలో హాస్యగర్భిత అధిక్షేపక రచనలు, గోగోల్, షెడన్‌ల రచనా సంప్రదాయంతో వెలువడడాని కెట్లా అవకాశం వున్నది?"

ఒకానొక వస్తువు ఉద్భవించడానికి అవకాశం వున్నదా లేదా అనే ప్రశ్నను పరిశీలించుముందు ఉత్పన్నమైవున్న ఆ వస్తువును గురించి సూటిగా తెలుసుకోవాలి. సోవియట్ సాహిత్యంలో హాస్యగర్భిత అధిక్షేపక (సెటైర్) రచనలు అసంఖ్యాకంగా వున్నవని తెలుసుకుంటుకే మీ ప్రయాస పడనక్కర్లేదు. అలెగ్జాండర్ కార్నీచుక్ రచించిన "ఫ్రంట్" అనే నాటకాన్ని ఇక్కడ నేను ఉదహరించదలచుకున్నాను. ఈ రూపకంలో రచయిత ఒక తరహా మనుష్యుల్ని తూర్పారబట్టాడు. అవహేళనచేశాడు. జీవితంతో సంబంధమేమీ లేకుండా, వటవట వాగుతూ బండ బారిన మనుష్యుల మీద,బురిపుచ్చకాలనే అలంకారాలమీద, అలగ్జాండర్ కార్నీచుక్ వ్యంగ్యంగా విసుర్లు విసిరాడు వారి బ్రతుకును నవ్వుతాలపాలు చేశాడు. ఈ రూపకంలో అపహాస్యం చేశాడు. కళా దృష్టితో సాంఘిక దృష్టితో ఈనాటకాన్ని అవలోకించి నట్లయితే, తప్పక యిది ఉన్నత స్థాయికి చేరిందని అవగత మౌతుంది. నిర్మొహమాటంగా నిర్దాక్షిణ్యంగా "ఫ్రంట్" అనే నాటకంలో రచయిత వీరిని తట్టాబాజా కట్టాడు. కళకుగల ఉన్నత సూత్రాలతోనూ, సాంఘికదృష్టితోనూ ఇది గోగోల్, షెడన్‌ల సంప్రదాయాన్ని పుణికి పుచ్చుకున్న రచన.

ఇక్కడ ఇంకొక విషయం చెప్పడం అప్రస్తుతం కాదనుకుంటాను. ఈ నాటకంలో విమర్శింప బడిన పాత్రలు, అప్రధాన మైనవి కావు. చిన్న ఉద్యోగులను కాదు యిందులో చిత్రించినవి; సైనిక శాఖలో అత్యంత ప్రధాన బాధ్యతలను నిర్వహిస్తున్న ఉద్యోగులను, మిలటరీ జనరల్‌ను సహితం రచయిత దుయ్యబట్టుకున్నాడు. యీ నాటకంలో ప్రధాన పాత్ర యుద్ధరంగాన్ని నడిపిస్తున్న ఒక జనరల్; ఆతనిది 'నెగెటివ్' పాత్ర.

ఇంతటి హాస్యగర్భిత అధిక్షేపక నాటకం, వెలువడిన కాలం గుర్తుపెట్టుకోవడం మంచిది. ఆ దశ మా ఆర్మికి అత్యంత క్లిష్టతరమైంది. పరీక్షా సమయం; 1942 వ సంవత్సరం "ప్రవదా" పత్రికలో పూర్తిగా యీ నాటకం ముద్రింపబడింది. ఎన్నో మిలియన్ల కాపీలు ప్రజలకందినవి.

వ్యంగ్య రచనల స్థానం

వీటినన్నిటిని బట్టి ఒక్క సంగతి స్పష్టం; ఈ రీతి హాస్యగర్భిత అధిక్షేపక రచనలు సోవియట్ సాహిత్యంలో పుడమచ్చునా, కూడదనా అనేది మాకు చర్చనీయాంశం కానే కాదు. సోవియట్ సాహిత్య చరిత్రలో ఇవి తప్పక వుండి తీరుతాయి. ఇంకొక విషయం: పార్టీ కాంగ్రెసులోను, పత్రికలలోనూగోగోల్ షెడన్‌ల రచనా సంప్రదాయంలో అనేక హాస్యగర్భిత అధిక్షేపక కావ్య సంపదను పెంపొందించుకోవలసిన ఆవశ్యకత వున్నదని అందుకోసం ప్రత్యేకం విజ్ఞప్తి చేశారు

సిమనోవ్ సుప్రసిద్ధ సోవియట్ నవలా రచయిత, కవి; విమర్శకుడు. రష్యాలో వెలువడుతున్న ప్రోదిన సాహిత్యపత్రిక 'లిటరరీ గెజెట్'నకు సంపాదకుడు; సామ్యవాదవాస్తవికసాహిత్యంలో ఉత్పన్నమౌతున్న కొన్ని సమస్యలను చర్చిస్తూ వాటికి సమాధానాలుగా అతి ప్రధాన విషయాలను సిమనోవ్ వివరించాడు. అమెరికన్ అభ్యుదయ సాహిత్యపత్రిక 'మాసెస్ అండ్ మెయిన్‌స్ట్రీమ్' పత్రికావిలేఖరి,సిమనోవ్‌తో జరిపిన సాహిత్య గోష్ఠిలోని కొన్ని భాగాలను గతవారం విశాలాంధ్రలో ప్రచురించాము. ఇది శేషించిన భాగం.

సిమనోవ్

మీ ప్రశ్నకు ఇంకొక ప్రశ్నరూపంలో సమాధాన మిస్తున్నాను. మీరు ఈ ప్రశ్నను ఏ సాంఘికవ్యవస్థ నుద్దేశించి వేస్తున్నారు? ముందు మనం ఉదహరించిన గోగోల్, వోల్టేర్, షెడన్‌ల రచనా పద్ధతినే తీసుకుందాం; వీరు తాము రచించిన హాస్యగర్భిత అధిక్షేపక కావ్యాలలో ఏ సామాజిక విధానాన్ని అవహేళనచేసి విమర్శించారో, ఆ సాంఘిక విధానాలకు వారు వ్యతిరేకులు; ఆ సామాజిక వ్యవస్థకు శత్రువులు. సమాజంలో బూర్జువా పునర్నిర్మాణం జరగాలనే కాంక్షతో వోల్టేర్, ఫ్రెంచి భూస్వామిక విధానాన్ని విమర్శించాడు; కొరడా విసురులతో అవ్యవస్థను దుల్లగొట్టాడు. షెరిడన్ భూస్వామిక వ్యవస్థను, అస్సలే జరయూ జీవయూ పొందుతున్న రష్యన్ బూర్జువాలను అంపశాల వంటి రచనలతో ఎత్తిచూపాడు. ఒక ప్రజాస్వామిక వాదిగలే, సమాజ ప్రజాస్వామిక పద్ధతులపై సామ్యవాద పద్ధతులపై పునర్నిర్మాణాలనే ఆశతోనే ఆయన ఈ పోరాటాన్ని సల్పాడు.

ఏ సాంఘిక వ్యవస్థనైతే పునర్నిర్మింప వలెనని ఈ రచయితలు వాంఛించారో ఆ సాంఘిక వ్యవస్థ తమ కళ్లముందే పునర్నిర్మించబడే అవకాశం వచ్చినప్పుడు, ఈ రచయితలు దానిపట్లమూర్ఖభావం వహించివుండేవారని, భావించడం పొరపాటు.

ఆధిక్యతకలిగివున్న ఏ సాంఘికపద్ధతి నైనాసరే తీవ్రంగా ఎదిరించడమే హాస్యపూర్వక అధిక్షేపక రచనల పరమావధి అని, ఇది సృజనాత్మక కళకుగల మూలసూత్రాశం ప్రధానం జరుగకలేదని కొందరు ఆదర్శవాద సిద్ధాంతవేత్తలు చెబుతూవుటారు. అయితే షెడన్ ప్రభృతులు ఏ సాంఘిక వ్యవస్థనైతే అవహేళన చేస్తున్నారో ఏ సామాజిక వ్యవస్థ పతనాన్ని కోరుతున్నారో, అది నశించి, ఆ స్థానంలో సామ్యవాద విధాన పునర్నిర్మాణం వారి కనులముందే జరిగినప్పుడు, భావనాగులు చెపుతున్న ప్రకారం వారి వ్యంగ్యరచనా విధానాన్ని మార్చుకొని వుండేవు.

ఉదాహరణకు షెడన్ జీవించివున్న కాలంలోనే, ఆయన ఆశించిన ప్రజాస్వామికశక్తులు విజయాన్ని నాధించిన వనుకుందాము. ఈ ప్రజాస్వామిక శక్తులు సమాజంలో ఆధిక్యతను పొందుతున్న వనుకుందాము; అవి ఆధిక్యత పొందుతున్న వన్నతమార్గాన్ని ఆదర్శవాదులు చెబుతున్నట్లుగా, షెడన్, ప్రజాస్వామిక శక్తులను తన వ్యంగ్యాత్మక రచనలలో తీవ్రంగా విమర్శించేవాడుకాడు.

అలా కాక దీనికి విరుద్ధంగా జరిగి వుండేదని ఊహించడంకూడా తర్కబద్ధమే. ఏ సాంఘిక వ్యవస్థను తాను నిర్మూలించాలని, దానికి వ్యతిరేకంగా పోరాడాడో, ఆ సాంఘిక వ్యవస్థ నిర్మూలింపబడిందనుకుందాం. అప్పుడు షెరిడన్ జీవించివుంటే, నిర్మూలింపబడిన, తన అశయాలకు వ్యతిరేకమైన ఆ సాంఘిక వ్యవస్థ అవశేషాలను, చిహ్నాలను, అపాయకరమైన ధోరణులను తన వ్యంగ్యరచనలలో దుయ్యబట్టేవాడు.

నేను షెడన్ గురించి ఏమి చెప్పానో, అదే వాక్యాలు, అదే నానార్థవ్యక్తితో వోల్టేరుపట్ల కూడా అన్వయిస్తాయని నా అభిప్రాయం. మన సమకాలిక జీవితంలో జూడా, హాస్యగర్భిత అధిక్షేపక రచనల మూలసారాశి మేరుగా మారలేదు; ఇదివరకు వలెనే, ఒక సామాజిక విధాన పరిరక్షణార్థమై యింకొక సామాజిక వ్యవస్థపై నిర్విరామ పోరాటం సాగించవలెనని రచయిత నీహాస్యగర్భిత అధిక్షేపక రచనలు ఆదేశిస్తున్నవి.

సోవియట్ సాహిత్య లక్షణం

ఇప్పటికి సోవియట్ సాహిత్య గమనాన్ని గురించి ప్రస్తావిస్తున్నాను. సోవియట్ సాహిత్యంలో ఈ సైటెర్లు ఒకదానిపై ఉద్దేశింప బడుతున్నవి. ప్రస్తుత ప్రపంచంలో వున్న రెండు సాంఘిక విధానాలలో, ఒక సాంఘిక వ్యవస్థను వ్యతిరేకంగా ఈ రచనలు ఉత్పన్నమౌతున్నవి. సామ్యవాద వ్యవస్థను, సామ్యవాదాన్ని సురక్షితం కాంచేటందుకు, బలపరచేటందుకు, త్వరితగతిమై పెట్టుబడిదారీవిధానాన్ని ఈ రచనా రూపురూపాలు ఎగరగొడుతున్నది.

సోవియటు సారస్వతంలో ఒక ప్రక్రియకు చెందిన, వ్యంగ్య పూర్వక అధిక్షేపక సాహిత్యశాఖను ఎవరైనా రెండు ఉపశాఖలుగా విభజించి, ఒకటి అంతర్జాతీయ యితి వృత్తాంతంలో కూడిన దని, మరి ఒకటి స్వజాతీయ ఇతివృత్తాంతంలో కూడిందని పేర్కొన్నట్లయితే అది పట్టి యాంత్రిక విభజన అని, నేను చెప్పకోతప్పదు.

మా మాతృదేశ పరిస్థితుల అశతల పెట్టుబడిదారి విధానం వుంది, వుండడమే కాదు; అదిఆధిపత్యంవహిస్తున్నది దీనిపై సోవియట్ రచయితలు తమ వ్యంగ్య రచనను కొనసాగిస్తున్నారు; అధిక్షేపిస్తున్నారు. మా దేశంలో మిగిలివున్న పెట్టుబడిదారీ విధానచిహ్నాలపై బూర్జువాఆదర్శాలపై ఘోరణులపై వీటితో సంబంధమున్న మనుష్యులపై సోవియట్ రచయితల అనేక హాస్యగర్భిత అధిక్షేపక కావ్యాలను రచిస్తున్నారు. మా కలం సరిహద్దుల అవతలవున్న పెట్టుబడిదారీ విధానంపై సోవియట్ రచయితలు విమర్శనా పూర్వక సాహిత్యం వెలువరిస్తున్నారా లేదా మా దేశంలోని అవశిష్ట పెట్టుబడిదారీ విధాన చిహ్నాలను ఎదుర్కొంటున్నా, ఈ రెండింటి రచనా ప్రయోజనమూ ఒకటే;విభిన్నమైనవి ఎంతమాత్రం కావేకావు.

ఇతర దేశాలలో హానికరంగా, శత్రువుగా పరిణమిస్తున్న పెట్టుబడిదారీ విధానాన్ని, దాని ఆదర్శాన్ని సిద్ధాంతాలను నిర్దాక్షిణ్యంగా నిర్మొహమాటముగా విమర్శిస్తూ తూర్పారబడుతూ, మా దేశంలో మిగిలివున్న పెట్టుబడిదారీ విధాన చిహ్నాలను ధోరణులను త్రిలిప్తతలను, ఘోరణులనువిమర్శించేటందుకు ఎదుర్కోనేటందుకు ఎందుకు నిర్దాక్షిణ్యంగా వుండకూడదో నాకు తెలియడం లేదు. ఎదుర్కోవడంలో స్పష్టత సూటిగమనం, పైన నేను చెప్పిన రెండు విషయాలలోను ఒకటే; యీ తీవ్రత, రచయిత అభిరుచులను బట్టి, భావసంభవనను బట్టి ఏర్పడుతుంది.

అయితే ఇక్కడ రచయిత తన హాస్యపూర్వక అధిక్షేపక కావ్యాన్ని ఏప్రయోజనమర్థించి,ఏయే అశయాలతో రచించాడనేదే ప్రధాన ప్రశ్న.

పైదేశాలలోని గుత్త వ్యాపారస్థులు సామాన్యప్రజల శ్రమశక్తిని దోచుకొని కోట్లాది లాభాలను ఆర్జిస్తూ వారిని పీడిస్తున్నారు. మాదేశంలో డబ్బుకు కక్కుర్తిపడే కొందరు ఇతరుల శ్రమపై ఆధారపడి రహస్యంగా లాభాలను ఆర్జించాలని తాపత్రయ పడుతున్నారు.

ఇతరుల శ్రమశక్తిపై లాభాలకాశించే ఈ రెండు తరహాల మనుష్యుల స్వభావాలు సోవియట్ సెటైరిస్టు దృష్టిలో, అంతిమ విశ్లేషణలో ఒకటే; ఈ ఇరు తరహాల మనుష్యులను ఈ పెట్టుబడిదారీ విధాన సూత్రమూ, ఆదర్శమూ నీతి కలసి ఒకటిగా ముడివేస్తున్నవి. అయితే వీరిని హాస్యగర్భిత అధిక్షేపక రచనలలో చిత్రించేటందుకు రచయిత అవలంబించే పద్ధతులు వేరు వేరుగా, పుడగలవు, వుండి తీరుతాయికూడాను.

సెటైరునకుగల ప్రయోజనాలపై లక్షణాలపై ఆధారపడుతూనే, ఈ రెండు రచనాపద్ధతులు అనేక తరహాలలో వేర్వేరుగా వుంటాయి.



15 జూయల్సు రిస్టువాచి రు 5/



ఇది 15 జూయల్సు రిస్టువాచి. అందానికి ఎట్టికి 15 సం॥లగ్యారంటీ. దీనితో ఒకపౌంటెన్ కలం యివ్వబడును ఖరీదు రు 5/- అ॥. వెంటనే ఆర్డరు యివ్వండి.

National Swiss Watch Supplier,
PUTLIGHAR (A P M) AMRITSAR

అనవోయి వీరుడా!

మూలం: కాజీ నజరుల్ అనువాదం: వజీర్ రొహ్మాన్

అనవోయి, వీరుడా! అనవోయి! అనవోయి, "నా శిరస్సు ఉన్నతమోయి!"
"హిమాద్రి శిఖరాలు సయితం ననుమాన్యే చేస్తాయిప్రణామం."
అనవోయి వీరుడా! అనవోయి! అనవోయి! "నా శిరస్సు ఉన్నతమోయి!"
అగ్నిటిని ఎదిర్చి కదిల్చి భూగోళం మార్చివేసి
భవిష్యత్కాలం చీల్చివేసి
భగభగ్గోతి పీఠాన్నే జయించి, నేలేస్తా!
నా నేత్రం శివనేత్రం!
విజయ లాంఛ చిహ్నం!!"

అనవోయి వీరుడా! అనవోయి! అనవోయి! "నాశిరస్సు ఉన్నతమోయి"!!
"నేనానవాంతకర్ణ, శివతాండవాంగ్ర
వుల్కాను, వినాశాన్ని భయోన్ని, శాపాన్ని
నరకాసుర మహాహాస్యాన్ని
నన్నెవరూ శాసించలేరు, శాసనాలతో బంధించలేరు!
నే శివుణ్ణి. సర్వనాశకుణ్ణి
అనవోయి వీరుడా! అనవోయి! అనవోయి! "నేక్రాంతిని సృష్టికర్త సుపుత్రుణ్ణి!"
అనవోయి! అనవోయి"!

మూలవ్యాధి, ఏనుగగజ్జి పూర్తిగ కుదుర్చును

హడెన్‌సా

రక్త స్రావమును తక్షణమే ఆరికట్టి, ఏ స్థితిలోనున్న మూలవ్యాధినైనను కుదుర్చును. ఆపరేషన్ అవసరములేదు. నులివ్రావమునద్ద కిలుగు రుదను నశింపజేయును, అపటిపగుళ్ళను, వ్రణములను మాన్పును.

లిచెన్‌సా

తడి, పొడి, మరి అన్నిరకముల ఏనుగు గజ్జిని, మొండి వ్రణములను, చర్మపు పగుళ్ళను, బొబ్బలను, దురదలను యింకను యితర చర్మవ్యాధులన్నిటిని కుదుర్చును.

మూలవ్యాధికి: హడెన్‌సా : : ఏనుగగజ్జికి: లిచెన్‌సా

ఇప్పుడే ఆర్డరివండి దిరుమతి అయిన తాజా స్టాకునే కొనండి. ఏ మందుల స్టోర్సునుండిగాని తాజా స్టాకు కొనండి. పెద్దపైజు లాభసాటి పైజు.

Distributors: P. M, ZAVERI & Co., Princess St. BOMBAY 2
Stockists. PHARMALLIED Distributors, 994 B2 Abid Road, HYDRABAD (Dn)